# 55 ఏండ్ల నమ్మకం...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో
## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం
కిన్నెరసాని ఆగ్రోస్ ప్రై.లి. సీఈఓ నల్లపనేని బాబూరావు

# 'ఏరీస్' ఆగ్రో





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారతదేశంలోనే కాక, ప్రపంచంలోని వివిధ దేశాలలో రైతుల నేస్తంలా కోట్లాది మంది రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు దక్కేలా తమ సేవలు అందిస్తూ 'ఏరీస్ ఆగ్రో లిమిటెడ్' కంపెనీ తన సేవలను మరింతగా విస్తరిస్తోందని ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ అధీకృత డీలర్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని కిన్నెరసాని ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ) నల్లపనేని బాబూరావు అన్నారు. టీబీ మిర్చిందాని, ఆయన సతీమణి బాల మిర్చిందాని అనే ఇద్దరు దంపతులు ఏరీస్ సంస్థ స్థాపించి నేటికి సరిగ్గా (1969 నవంబర్ 27న) 55ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంస్థ ప్రతీ ఏడాది నిర్వహించే రైతు అవగాహన కార్యక్రమాలు, అన్నదాతలతో ఆత్మీయ సమావేశం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు నల్లపనేని బాబూరావు కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ అనే వృద్ధాశ్రమంలో 150 మందికి, ఖమ్మం పట్టణంలోని డా. అన్నం పౌండేషన్‌లో 220 మందికి, కల్లూరు సమీపంలోని మిట్టపల్లి వద్ద మామిడి తోటలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన కార్యక్రమంలో 200 మంది రైతులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా కిన్నెరసాని ఆగ్రో ప్రై. లిమిటెడ్ సంస్థ సీఈఓ నల్లపనేని బాబూరావు మాట్లాడుతూ..1969లో కేవలం 5 రకాల ఉత్పత్తులతో ఆరంభమైన ఏరీస్ కంపెనీ రైతుల మనసు చూరగొని రైతులకు నాణ్యమైన దిగుబడులు వచ్చేలా తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి రిలీజ్ చేసిందన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఏరీస్ కంపెనీ ప్రస్తుతం 86 రకాల ఉత్పత్తులను రైతులకు అందిస్తోందన్నారు. ప్రధానంగా నేల సార వంతంగా ఉండేలా భవిష్యత్తులో భూ సారం నిస్సత్తువ కాకుండా ఉండేలా భూసారాన్ని కాపాడుతూ ఏరీస్ కంపెనీ ఉత్పత్తులు తయారు చెయ్యడం ఏరీస్ కంపెనీ ప్రత్యేకత అన్నారు. కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి రైతుల సమక్షంలోనే వారి వ్యవసాయ భూముల సారాన్ని పరీక్షించి రైతులకు నివేదిక ఇవ్వడం, ఏ ఏ నేలలో ఏ పంటలు సాగుచెయ్యాలి, మేలైన యాజమాన్య పద్ధతులు ఎలా పాటించాలనే అంశాలను తమ సాంకేతిక సిబ్బంది రైతులకు వివరిస్తారని నల్లపనేని బాబూరావు అన్నారు. రైతులు యాభై ఏండ్లుగా నమ్ముతున్న ఏరీస్ కంపెనీ ఉత్పత్తులైన చలామిన్, ఆగ్రోమిన్ మ్యాక్స్, ఆగ్రో ప్రో, ఆగ్రోన్, కెఫోనిక్, మొబోమిన్, ఫుటాబోర్, 0 52 34 హెచ్‌డీ, హైడ్రో ప్రో, ఫెట్టిసాల్ తదితర మొత్తం 86 రకాల ఉత్పత్తులను ఏరీస్ కంపెనీ రైతులకు అందిస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నమ్ముకున్న కంపెనీ ఏరీస్‌తో నమ్మకం, నాణ్యమైన దిగుబడులు తమ సంస్థ లక్ష్యమని నల్లపనేని బాబూరావు తెలిపారు. తాను నాలుగున్నర దశాబ్దాలుగా ఏరీస్ కంపెనీలో పనిచేస్తున్నానని తెలిపారు. రైతుల మన్నికతో ముందుకు సాగుతున్న ఏరీస్ కంపెనీకి ప్రజల ఆదరణ ఉందన్నారు.

### ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు....

ఏరీస్ కంపెనీ స్థాపించి 55 ఏండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా 56వ ఏట అడుగు పెడుతున్న శుభవేళ కిన్నెరసాని ఆగ్రో ప్రై. లిమిటెడ్ సంస్థ సీఈఓ నల్లపనేని బాబూరావు సారధ్యంలో కంపెనీ సిబ్బంది, సాంకేతిక ఉద్యోగులు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి తమ సంస్థను ప్రజలకు, రైతులకు మరింతగా చేరువ చేస్తున్నారు. ముఖ్యంగా భద్రాచలంలోని మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ వృద్ధాశ్రమంలో 150 మందికి అన్నదానం చేశారు. ఖమ్మంలోని డా. అన్నం పౌండేషన్‌లో 220మంది మానసిక వికలాంగులకు డా. అన్నం శ్రీనివాసరావు సమక్షంలో అన్నదానం చేశారు. ఖమ్మం జిల్లా కల్లూరు సమీపంలోని మిట్టపల్లి వద్ద సుమారు 200 మంది రైతులకు ప్రత్యేకంగా ఏరీస్ కంపెనీ ఉత్పత్తులను సరికొత్తగా పరిచయం చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరీస్ కంపెనీ పుట్టిన రోజు వేడుకలకు గుర్తుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన రైతు అవగాహన సదస్సులో ప్రధానంగా మామిడి రైతులకు నాణ్యమైన దిగుబడులు వచ్చేలా ఏరీస్ కంపెనీ ఉత్పత్తులు ఎలా వాడాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ ఎం. కృష్ణమూర్తి, జూనియర్ ఆఫీసర్ బి. శ్రీనివాసరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ మేనేజర్ కే. కోటేశ్వరరావు, సిబ్బంది సీనియర్ ఎకౌంటెంట్ రమేష్, ఎఫ్ఎస్ఆర్ రాకేష్, పాల్గొన్నారు. మిట్టపల్లి వద్ద జరిగిన రైతు అవగాహన కార్యక్రమంలో సీనియర్ సేల్స్ ఆఫీసర్ నర్సింహారావు, జూనియర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎక్స్‌టెన్షన్ మేనేజర్లు నవీన్‌రెడ్డి, అన్వర్ పాషా, వెంకన్న, ఎఫ్ఎస్ఆర్ బాడిస భాస్కర్, జే ఎఫ్ఎస్ఆర్ కే. నర్సింహారావు, బాణాల నర్సింహాచారి, సిబ్బంది నాగేశ్వరావు, నరేంద్ర, నవీన్, జేవీఆర్, జానీపాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఏరీస్ 55వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా భద్రాచలం లోని మానవ సేవ వాలంటరీ ఆర్గనైజషన్ వారి వృద్ధ ఆశ్రమంలో 150 మందికి అన్నదానం ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక మరియు ఒరిస్సా రాష్ట్రాలలో ఏరీస్ సంస్థ వారు రైతు సదస్సులను నిర్వహించి, పంటలలో వచ్చే సమస్యలను మరియు ఏరీస్ ఉత్పాదనల యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తు, వృద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాలు మరియు రైతు సదస్సులలో 2 లక్షల మందికి పైగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఏరీస్ ప్రతినిధులు శ్రీ నల్లపనేని బాబురావు, గోపాలరావు, జయకర్, అభిలాష్ తదితరులు ప్రసంగిస్తూ ఏరీస్, నాణ్యతకు చాలా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా 100 రోజుల డ్రోన్ యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.





